


# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శనివారం | 1 | జూలై | 2023 | పేజీలు : 8




కొమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 30 (మనం న్యూస్): కొట్లాడి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం.. అద్భుతమైన పథకాలను అమలు చేస్తూ దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది.. ప్రజలందరి దీవెనతోనే ఉద్యమాన్ని ముందుకు నడిపి, బంగారు తెలంగాణ సాధన దిశగా ముందుకు నడుస్తున్నాం.. రాష్ట్రంలోని ప్రతి ఒక్క వర్గానికి సంక్షేమ ఫలాలందిస్తూ, అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తూ ఉన్నత ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం.. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతోన్న ప్రతి కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది చేస్తోన్న కృషి అభినందనీయం.. గిరిజన బిడ్డల కోరిక మేరకు పోడు భూముల పట్టాలనందించడమే కాకుండా, వారిపై గతంలో నమోదు చేసిన అటవీ భూముల ఆక్రమణల కేసులను ఎత్తివేస్తాం.. పట్టాలు పొందిన గిరిజన రైతులకు మిగతా 2లో..

- అద్భుతమైన పథకాల అమలులో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది
- ధరణి పై కాంగ్రెస్ అసత్య ప్రచారం
- ధరణి పోతే పైరవీకారుల దోపిడీకి గురవుతారు
- గిరిజనులపై పోడు భూముల కేసులు ఎత్తివేస్తాం
- గతంలో రాక్షస పాలన, బిఆర్ఎస్‌ది సంక్షేమ పాలన
- ప్రజల ఆశీస్సులతో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాం
- ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు
- పోడుభూముల పట్టాల పంపిణీని ప్రారంభించిన సిఎం

# పోడు కేసులన్నీ ఎత్తివేస్తాం



పరీక్ష కేంద్రాల్లో మహిళల కోసం

## ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలి

ఇంచార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్



5 లో

# దేశానికే తలమాణికంగా తెలంగాణ రాష్ట్రం

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు

కొమురంభీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సిఎం

కలెక్టరేట్, ఎస్పీ, బిఆర్ఎస్ కార్యాలయాల ప్రారంభం

కొమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 30 (మనం న్యూస్): జూన్ 30, 2023 : ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి నిర్మాణాత్మక విలువలతో ఆచరిస్తూ తెలంగాణ రాష్ట్రం దేశానికే తలమానికంగా మారిందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. శుక్రవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారతీయ రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి పార్టీ జిల్లా అధ్యక్షుడు కోనేరు కోనప్పను కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. చిల్డ్రన్స్ పార్కులో ఏర్పాటు చేసిన కొట్నాక మిగతా 8లో..



# రాణా దివస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్పీ అఖిల్ మహాజన్



ఇల్లంతకుంట, జూన్ 30 (మనం న్యూస్)ః ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో జులై 4వ తేదీన నిర్వహించనున్న 'రాణా దివస్' కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో సూచించారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీస్ శాఖ కీలకంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా క్షేత్ర స్థాయిలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని, ప్రజల నుండి స్వయంగా విన్నపాలు స్వీకరించి, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడం కోసం చేపట్టిన 'రాణా దివస్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. వచ్చే నెల 4న ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ లో ఉదయం 10:30 గంటల నుండి అందుబాటులో ఉండి మండల ప్రజల నుండి అర్జీలను స్వయంగా స్వీకరించి, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులతో పాటు గ్రామాల్లో నెలకొన్న శాంతి భద్రతల సమస్యలను చట్టపరంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలు, ఫిర్యాదులను తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఎస్పీ సూచించారు.

# అక్రమ మద్యం పట్టివేత

వీణవంక-జూన్ 30 (మనం న్యూస్): మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో జమ్మికుంట ఎక్సైజ్ సీఐ అక్బర్‌హుస్సేన్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం అక్రమ మద్యం దుకాణాలపై పోలీసులు దాడులు చేశారు. ఈ సోదాలోమండల రాజయ్య,కొమురయ్య లు నిర్వహిస్తున్న కిరాణం షాపులో అక్రమంగా నిల్వ చేసుకున్న మద్యంను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీలలో ఎక్సైజ్ ఎస్సై ఖబీర్‌దాస్, హెడ్‌కానిస్టేబుల్ ఐలయ్య, కానిస్టేబుల్ విశ్వజ్ఞ లు పాల్గొన్నారు.

# పంట నష్టపరిహారం కొందరికేనా?

## కాంగ్రెస్ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు సాహెబ్‌హుస్సేన్



వీణవంక-జూన్ 30 (మనం న్యూస్): గత మార్చి,ఏప్రిల్ నెలల్లో కురిసిన అకాలవర్షాలతో కూడిన వడగండ్ల వానకు మండలంలోని అనేక గ్రామాలలో రైతులు వేసిన మొక్కజొన్న, వరి పంటలు నేలకొరిగి పూర్తిగా దెబ్బతిని రైతులు ఆర్థికంగా బాగా నష్టపోయారని కాంగ్రెస్ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండి. సాహెబ్‌హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటనష్టపోయిన రైతులకు రాష్ట్రప్రభుత్వం ఒక్కో ఎకరాకు 10వేల రూపాయలు పంటనష్టపరిహారం చెల్లిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి కెసీఆర్ చొప్పదండిలో నిర్వహించిన సభలో ప్రకటించారని గుర్తు చేశారు. మండలంలోని కొన్ని గ్రామాలకు చెందిన రైతులకు మాత్రమే ఎకరాకు 10వేల రూపాయలు వారి ఖాతాలో జమచేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. పంటనష్టపోయిన రైతులందరికి నష్టపరిహారం చెల్లించాలని రైతుల పట్ల అధికారులకు పక్షపాతవైఖరి తగదని అన్నారు.

# పోడు కేసులన్నీ ఎత్తివేస్తాం




మొదటి పేజీ తరువాయి..

రైతు బంధు వర్తింపజేస్తాం'' అని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తెలిపారు. శుక్రవారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన బహిరంగ సభలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, శాస్త్రసాంకేతిక, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్రెడ్డి, రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి మహమూద్ అలీ, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, శాసనమండలి సభ్యులు దండే విఠల్, సిర్పూర్, ఆసిఫాబాద్, బోథ్, మంచిర్యాల, బెల్లంపల్లి ఆదిలాబాద్ నియోజకవర్గాల శాసనసభ్యులు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కు, రాథోడ్ బాపురావు, నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, జోగు రామన్న లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజనులకు పోడు భూముల పట్టాలందించే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 47వేల పైచిలుకు ఎకరాల భూమికి సంబంధించి అర్హులైన పోడు రైతులకు పట్టాలు అందించడంలో భాగంగా అర్హులైన 12 మంది లబ్ధిదారులకు పట్టాలు అందించిన కెసిఆర్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అనంతరం ప్రజలనుద్ధేశించి కెసిఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కలలుగన్న బంగారు తెలంగాణాను ఆవిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. సమైక్య రాష్ట్రంలో ప్రభుత్వాలు రాక్షస పాలనను రుచి చూపించారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఫలాల రుచి చూపిస్తున్నామన్నారు. భారతదేశం నివ్వెరపోయే విధంగా విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, ఈ ఘనత విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అన్ని శాఖలు కష్టపడి పనిచేస్తున్నాయని, ఇదే విధంగా ముందుకు సాగితే దేశంలోనే అత్యున్నత, ఆదర్శ రాష్ట్రాన్ని సాధించుకుంటామన్నారు. పోడు పట్టాలను ప్రభుత్వమే అందిస్తోన్న నేపథ్యంలో అటవీ శాఖ భూములను ఆక్రమించారని ఇదివరకు గిరిజనులపైన పెట్టిన కేసులను రద్దు చేయాలని డిజిపి, ప్రభుత్వ కార్యదర్శులను కెసిఆర్ ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ నిధుల నుంచి ఎన్ని నిధులైనా వెచ్చించి, గిరిజన భూముల్లోని పొలాలకు త్రీఫేజ్ విద్యుత్‌ను ఉచితంగా అందించాలని సూచించారు. ఉద్యమ సమయంలో గిరిజన గూడాలను సందర్శించినప్పుడు మావ నాటే మావ రాజ్ నినాదంతో మా గూడెంలో మా రాజ్యం, మా తండాలో మా రాజ్యం ఉండాలని దశాబ్దాలుగా పోరాడుతున్నారని, వారి ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత దాదాపు 3 నుండి 4 వేల గిరిజన గూడాలను గ్రామపంచాయతీలుగా మార్చినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అందరూ కలిసి రావడంతో రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జిల్లాల విభజనలో ఏర్పాటు చేసిన ఈ జిల్లాకు గిరిజనుల ఆరాధ్య దైవమైన కొమురం భీం పేరుతో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాగా నామకరణం చేయడం జరిగిందని తెలిపారు. పరిపాలన సౌలభ్యం, ప్రజలకు చేరువలో ప్రభుత్వ సేవలు, పటిష్టమైన రక్షణ వ్యవస్థ కోసం సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయం, జిల్లా పోలీసు కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్ నగర్ పారిశ్రామిక ప్రాంతంలో ఒక ఐటిఐ కళాశాలను మంజూరు చేస్తున్నామని, కాగజ్ నగర్ లోని నాగమ్మ చెరువు ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టాలు అందుకున్న గిరిజన రైతులకు రైతుబంధు పథకం ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు. 300 కోట్ల రూపాయల ఖర్చు చేసి గిరిజన ప్రాంతాలలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఆదివాసి, గిరిజనుల పొలాలకు రాబోయే 2 నెలల కాలంలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను మనం అమలు చేసుకుంటున్నామని, పుట్టిన పసిబిడ్డ నుంచి వృద్ధుల వరకు అనేక సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని సిఎం తెలిపారు. రాష్ట్రంలోని భూములను క్రమబద్ధీకరించి నిజమైన పట్టాదారులకు లబ్ధి చేకూర్చేందుకు చేపట్టిన ధరణి కార్యక్రమాన్ని చేపట్టడంతో ఎన్నో భూ సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ధరణి విషయంలో తప్పుడు ప్రచారాన్ని సాగిస్తోందన్నారు. కాంగ్రెస్ చెప్పినట్లు ధరణిని రద్దు చేస్తే అన్నదాతలు తీవ్ర అవస్థల పాలవుతారని, పైరవీకారుల దోపిడీకి గురవుతారని వ్యాఖ్యానించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయరంగ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ధరణిని ప్రవేశపెట్టినట్లు కెసిఆర్ స్పష్టం చేశారు. గతంలో ఆసిఫాబాద్ జిల్లాకు సరైన రోడ్డు మార్గం కూడా లేదని, ఇప్పుడు మంచిర్యాల మీదుగా ఆసిఫాబాద్ జిల్లా నుండి రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. గతంలో ఎన్నడూ అనుకోని విధంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అత్యంత వేగంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న అన్ని పథకాలు పేద ప్రజలకు చెందినవేనని, ప్రజలే దేవుళ్ళుగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గిరిజన విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి కళాశాలలుగా అభివృద్ధి చేయడం జరిగిందని, గిరిజన విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలలో సైతం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 335 గ్రామపంచాయతీలు ఉన్నాయని, ఇందులో 162 గిరిజన గ్రామపంచాయతీలు ఉన్నాయని, ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు 10 లక్షల రూపాయల చొప్పున మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయా గ్రామాల సర్పంచులు ఈ నిధులను సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో కాగజ్ నగర్ మున్సిపాలిటీ తో పాటు ఆసిఫాబాద్ మునిసిపాలిటీగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ రెండు మున్సిపాలిటీలకు 25 కోట్ల రూపాయల చొప్పున ముఖ్యమంత్రి నిధి నుండి మంజూరు చేసి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 20 జాతీయ స్థాయి పంచాయతీ అవార్డుల్లో 19 తెలంగాణ రాష్ట్రానికి రావడం గర్వంగా ఉందని, ఇందులో గ్రామపంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి కనిపిస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో వైకుంఠధామం ఏర్పాటు చేసుకుని ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ప్రతి ఊరికి ట్రాక్టర్, రాలిని అందించి పరిశుభ్రంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లా శాసనసభ్యుల కోరిక మేరకు మంచిర్యాల జిల్లాలోని 7 మున్సిపాలిటీలకు 25 కోట్ల రూపాయల చొప్పున, 311 గ్రామపంచాయతీలకు 10 లక్షల రూపాయల చొప్పున ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుండి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పరిశుభ్రమైన మంచినీరు, పల్లె దవాఖాన, ప్రజా ఆరోగ్యం, పేద పిల్లలకు విద్య అందించడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఎవరెన్ని అవాకులు, చెవాకులు పేలినా, ఎవరెన్ని కుట్రలు పన్నినా, ప్రజల ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని కెసిఆర్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌లోకి రాజా రమేష్

## చెన్నూర్ నియోజక వర్గ ముఖ్య నేతల కీలక భేటీ



రామకృష్ణాపూర్,జూన్ 30 (మనం న్యూస్): డాక్టర్ రాజా రమేష్ బాబు చెన్నూరు నియోజక వర్గం లోని 5 మండలాలు,3 మున్సిపాలిటీ లకి సంబంధించిన నేతలు,యువతతో తన నివాసంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ నెల రెండవ తేదీన ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చెరబోతున్నట్లు తెలిపారు.ఖమ్మం బహిరంగ సభ కు చెన్నూరు నియోజక వర్గం నుండి భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొనాలనే అంశం పై చర్చించారని తెలిపారు. ఇట్టి విషయాలపై స్పందిస్తూ రాజా రమేష్ బాబు ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో చర్చలు జరిపి కార్యాచరణ తెలియజేస్తానని చెప్పారు.రాజారమేష్ పార్టీ లో చేరిన తర్వాత చెన్నూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్య నేతల ఆధ్వర్యంలో భారీ చేరికలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజక వర్గ ముఖ్య నాయకులు, యువకులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## బీజేవైఎం పట్టణ అధ్యక్షునిగా కలాల సాయిచంద్ నియామకం



కోరుట్ల ,జూన్ 30 (మనం న్యూస్): కోరుట్ల పట్టణ భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షునిగా యువ నాయకుడు కలాల సాయిచంద్ ను నియమిస్తూ పట్టణ అధ్యక్షులు దాసరి రాజశేఖర్ నియామక పత్రం అందజేశారు. భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ గత ఎన్నికల్లో కౌన్సిలర్ గా పోటీ చేసి స్వల్ప ఓటమి పాలైనప్పటికీ ప్రజల ఆదరణ కోల్పోకుండా నిత్యం ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా వార్డులో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. రాబోయే ఎన్నికల్లో ప్రత్యర్థి ఎవరైనా తనపై ఓడిపోవాల్సిందే అన్న విధంగా పనిచేసుకుంటూ ప్రజల్లో దూసుకుపోతున్నాడు. కలాల సాయిచంద్ నియామకంపై స్నేహితులు వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా తన నియామకానికి సహకరించిన పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, సాంబారి ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్, నియోజకవర్గ బాధ్యులు జే ఎన్ సునీత, వెంకట్, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ పట్టణ కౌన్సిలర్లు నాయకులకు కలల సాయిచంద్ కృతజ్ఞతలు తెలిపారు.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగినికి సన్మానం



కరీంనగర్ క్రైం,జూన్ 30( మనం న్యూస్): కరీంనగర్ కమిషనరేట్ పోలీస్ కార్యాలయం సిపిఓ లో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసిన ఎల్లమ్మ శుక్రవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు ఆమెకు జ్ఞాపికను అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిసిపి (పరిపాలన) జి చంద్రమోహన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ముని రామయ్య లతోపాటుగా పలువురు సిపిఓ విభాగం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## మాల సంఘం అధ్యక్షునిగా రవీందర్ ఎన్నిక

చిగురుమామిడి,జూన్ 30( మనం న్యూస్): చిగురుమామిడి మాల సంఘం అధ్యక్షునిగా రవీందర్ ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో మాల సంఘం ఎన్నికలు శుక్రవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీ చేయగా వారిపై గొలుమల రవీందర్ భారీ మెజార్టీతో గెలుపొందారు. నూతన అధ్యక్షులు బొలుమల్ల రవీందర్ మాట్లాడుతూ అంకితభావంతో ఆదరించి తనకు ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు .అలాగే మాల కుల సంఘం అభివృద్ధికి సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాకెళ్లి అంజయ్య, రాకం కర్ణాకర్, రాకం అనిల్ రావు, ధర్మేందర్, రోడ్డ రవీందర్, బోలుమల్ల రాజయ్య, మాసం సరికుమార్, గాజుల జయ రాజు, కొప్పుల భాస్కర్ ,బీస కనకయ్య ,కొప్పుల ప్రసాద్, బోలుమల్ల సదానందం, పాశం బాలయ్య, తంబాల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మైనారిటీ పట్టణ అధ్యక్షులుగా సయ్యద్ అఫ్జల్ నియామకం



రామకృష్ణాపూర్, జూన్ 30 (మనం న్యూస్): క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన సయ్యద్ అఫ్జల్ లాడెన్ గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న కృషిని గుర్తించిన జిల్లా అధిష్టానం ఆయనను క్యాతనపల్లి మున్సిపాలిటీ మైనార్టీ పట్టణ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. శుక్రవారం ఏఐసిసి మెంబర్ మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేతులమీదుగా జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండి ఖలీద్ సమక్షంలో నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సయ్యద్ అఫ్జల్ లాడెన్ మాట్లాడుతూ సేవలను గుర్తించి మైనారిటీ పట్టణ అధ్యక్షులుగా నియమించడం ఆనందంగా ఉందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై తనవంతు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి ,పిసిసి మెంబర్ నూకల రమేష్ ,క్యాతనపల్లి పట్టణ అధ్యక్షులు పల్లె రాజులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పొనగంటి సంపత్ జన్మదిన వేడుకలు



జమ్మికుంట, జూన్ 30 (మనం న్యూస్)ః జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేశినీ స్వప్న కోటి, కౌన్సిలర్లు మారేపల్లి బిక్షపతి, జుగురు సదానందం, శ్రీపతి నరేష్, దేశిని సదానందం, ఎలగందుల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## డిజిపికి స్వాగతం పలికిన పోలీస్ కమీషనర్



కరీంనగర్ క్రైం,జూన్ 30( మనం న్యూస్): కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు పర్యటనకు హాజరయ్యేందుకు వెళ్తున్న రాష్ట్ర డిజిపి అంజని కుమార్ శుక్రవారం మార్గ మధ్యలో కరీంనగర్ కు వచ్చారు. ఈ సందర్భంగా కమీషనరేట్ కేంద్రంలో డిజిపి గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బారాయుడు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జ్ఞాపిక అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏసిపి లు తుల శ్రీనివాసరావు, బి విజయ కుమార్, సి ప్రతాప్ ఆర్ఐ ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమ గాయకుడు సాయి చందుకు శ్రద్ధాంజలి



తిమ్మాపూర్, జూన్ 30(మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పారునంది జలపతి ఆధ్వర్యంలో ఉద్యమ గాయకుడు సాయి చందు అకాల మరణానికి సంతాపంగా ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సీనియర్ నాయకులు బొయిని కొముర య్య, జిల్లా ఉపాధ్యక్షులు వంతాడుపుల సంపత్ మాట్లాడుతూ సాయిచందు మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నిర్వహించిన అనేక సభలలో తన పాటతో ప్రజలను చైతన్య పరచటం తోపాటు తెలంగాణ ఉద్యమంలో తన ఆట పాటల ద్వారా తెలంగాణ ప్రజలను, ఉద్యోగులను చైతన్యపరచారన్నారు. అభివృద్ధిని ప్రజలకు అర్థమయ్యే విధంగా నిరంతరం ప్రచారం చేసే శ్రమికుడిగా అను నిత్యం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొయడ మురళి, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, బోయిని తిరుపతి, గాజా సాగర్, అసంపెల్లి అశోక్, దుర్గం సంతోష్, సముద్రాల మల్లేష్, కొమ్ము సంపత్, మేకల సునీల్, ఎల్కపెల్లి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథం,ఫ్రీజర్ అందజేత



తిమ్మాపూర్, జూన్ 30(మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీ గ్రామానికి సుగుర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రముఖ న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి తాత-నానమ్మ ల జ్ఞాపకార్థం చేయించిన వైకుంఠ రథాన్ని విరాళంగా సర్పంచ్ మీసాల అంజయ్య కు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సుగుర్తి జగదీశ్వరాచారి గ్రామానికి వైకుంఠ రథంతో తోపాటు ఫ్రీజర్ కూడా అందజేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రణీత్ రెడ్డి, మాచెర్ల అనిల్ కుమార్, మాచెర్ల శ్రీనివాస్ గౌడ్, అలువాల అనిల్, శ్రీరామోజు శ్రీనివాస్, కర్ణకంటి వెంకటస్వామి, తెలుకుంట్ల రాము, దాసరి తిరుపతి, బోయిని చంద్రయ్య, వేల్పుల ఎల్ల య్య, అలువాల మల్లయ్య, పండుగ రాజయ్య, అట్ల అంజయ్య, దుర్సెట్టి ఎల్లయ్య, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల వ్యతిరేకి కెసిఆర్

### సాయిచంద్‌కు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరుపక అవమానించారు

### బిఎస్పీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి మధుకర్



సిరిసిల్ల టౌన్, జూన్ 30 (మనం న్యూస్): అణగారిన వర్గాల వ్యతిరేకి ముఖ్యమంత్రి కెసిఆర్ అని, ఆయన అనుసరిస్తోన్న విధానాలు ఈ విషయాన్ని అనేక సార్లు బహిర్గతం చేశాయని బిఎస్పీ సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు లింగంపల్లి మధుకర్, జిల్లా కమిటీ సభ్యులు అరకుల రమేష్‌లు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సహకార సంస్థ చైర్మన్, ప్రముఖ కళాకారుడు సాయిచంద్‌కు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరుపకపోవడం ఆయనతో పాటు తెలంగాణ సమాజాన్ని అవమానించినట్లేనన్నారు. సాయిచంద్ అకాల మరణం పట్ల సంతాపాన్ని ప్రకటిస్తూ శుక్రవారం బిఎస్పీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సాయిచంద్ మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మధుకర్, రమేష్‌లు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పట్ల పూర్తి వివక్ష చూపిస్తోందని విమర్శించారు. గతంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు సాయన్న మరణించిన సందర్భంలో అధికార లాంఛనాలతో అంతిమ సంస్కారం చేయని కెసిఆర్ తాజాగా జరిగిన సాయిచంద్ అకాల మరణం పట్ల కూడా అదే తీరును కొనసాగించడం పట్ల యావత్ తెలంగాణ జాతి వ్యతిరేకిస్తోందన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, తన కంఠంతో ఎన్నో వేదికలపై ప్రజల్ని ఉద్యమంవైపు ముగ్ధుల్ని చేసిన గాయకున్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అవమానించిందన్నారు. గతంలో సాయిచంద్ ను మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ప్రకటించి బి ఫారం అందించి కూడా అప్పటికప్పుడు కూచుకుంట్ల దామోదర్ రెడ్డి ఎమ్మెల్సీగా ప్రకటించిన వంచకుల ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని విమర్శించారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన సినీ నటులు మరణించిన సందర్భాల్లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించిన కెసిఆర్ ప్రభుత్వం, తెలంగాణ ఉద్యమాన్ని తన గానంతో ఉర్రూతలూగించి, వేలాది మందిని ఉద్యమం వైపు నడిపించిన నాయకునికి ఇచ్చే గౌరవం ఇదేనా... అని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీలో కొనసాగుతున్న బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజాప్రతినిధులు ఆత్మవిమర్శ చేసుకోవాలని, రానున్న రోజులలో ఆత్మగౌరవంతో కూడిన రాజ్యాధికారాన్ని సాధించుకోవడం కోసం పూలే, అంబేడ్కర్, మహనీయుల యొక్కత్యాగాన్ని కాన్షీరామ్ ఆలోచన విధానాలతో ముందుక సాగుతున్న బిఎస్పీ ద్వారా రాజకీయంగా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు తడుక భాను, ఉపాధ్యక్షులు శెట్టిపల్లి నరేందర్, నీరటి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండు దోసకాయ మాలల అలంకరణలో

# శ్రీదుర్గాభవానీ అమ్మవారు



కరీంనగర్, జూన్ 30 (మనం న్యూస్): కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడమాసం శాఖాంబరీ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారు గుండు దోసకాయ మాలలతో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు అమ్మవారికి విశేష హారతులిచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ రోజు శుక్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటీ సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

# సాయిచంద్ మృతి తీరని లోటు

జమ్మికుంట, జూన్ 30 (మనం న్యూస్): ప్రముఖ కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ ఆకస్మిక మరణం యావత్ తెలంగాణకే తీరని లోటని కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ అన్నారు. శుక్రవారం కేడిసిసి బ్యాంక్ ఆవరణంలో ఏర్పాటు చేసిన సాయి చందు సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బ్యాంకు సీఈవో సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ సాయి చంద్ ప్రస్థానం పిడిఎస్‌యు నాయకుడిగా, అరుణోదయ కళామండలి సభ్యుడిగా సాగిందన్నారు. తన పాటలతో ఎంతోమందిని మంత్రముగ్ధుల్ని చేసిన గొప్ప కళాకారుడు సాయి చంద్ అని కొనియాడారు. 2001 లో తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీలో చేరి తన గాత్రంతో తెలంగాణ ప్రజలను ఉత్తేజపరుస్తూ ఎన్నో పాటలు పాడి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన వంతు కృషి చేశారన్నారు. అతను తెలంగాణకు చేసిన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించారని గుర్తు చేశారు. కార్మికుల పక్షాన ఆయన సేవలను విస్తరింప చేయాలనుకునే సమయంలోనే గుండెపోటుతో



మృతి చెందడం ఇటు కార్మిక లోకానికి కూడా తీరని లోటు అని రమేష్ అన్నారు.

# మర్రివానిపల్లిలో పౌరహక్కుల దినోత్సవం



ఇల్లందకుంట, జూన్ 30 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం మర్రివానిపల్లి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ కలల రాజిరెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవి ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ కలిసిమెలిసి సోదర భావంతో మెలగాలని సూచించారు. కుల మతాలకతీతంగా అనేక పండుగలు నిర్వహించుకోవాలన్నారు. ఆర్ఐ రవి మాట్లాడుతూ అంటరానితనాన్ని రూపుమాపడంతోపాటు సమైక్యతను పెంపొందించుకోవాలని కోరారు. ఎవరినీ కులం పేరిట దూషించవద్దని అలా దూషించినట్లయితే చట్ట ప్రకారం శిక్షకు గురవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, ప్రజలు పాల్గొన్నారు.

## విదేశీ పర్యటనలకు కోట్లు తగలేస్తున్నారు..

# డబుల్ బెడ్ రూంలకు నిధులు లేవా..?

### మానేరు రివర్ ఫ్రంట్ పేరిట అక్రమ మట్టి దందా

### కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి

కరీంనగర్, జూన్ 30 (మనం న్యూస్): కరీంనగర్ సమీపంలోని చింతకుంటలో అర్ధాంతరంగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూంలకు నాలుగు కోట్ల రూపాయల నిధులు సమకూర్చని మంత్రులు, అధికారులు కలిసి విదేశీ పర్యటనల కోసం కోట్లాది రూపాయలు ఎలా ఖర్చుపెడుతున్నారని కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూంల పేరిట తొమ్మిదేళ్లుగా పేదలను మోసం చేస్తూ వస్తోన్న బిఆర్ఎస్ ప్రభుత్వం, హంగులు, ఆర్భాటాల పేరిట లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని నీటిపాలు జేస్తోందని మండిపడ్డారు. శుక్రవారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానేరు రివర్ ఫ్రంట్ పనుల చాటున డ్యాంలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయని, మంత్రి అనుచరులే మాఫియాగా అవతారమెత్తి అక్రమ మట్టి దందా జరుపుతున్నారని ఆరోపించారు. గతంలో గుజరాత్ లోని సబర్మతి రివర్ ఫ్రంట్ చూసి రావడానికి లక్షల రూపాయలు ఖర్చు చేసి మానేర్ రివర్ ఫ్రంట్ పనులు ప్రారంభించిన మొదట్లోనే చెక్ డ్యాంలు కొట్టుకుపోయాయని, ఆ ఘనత మంత్రి గంగుల కమలాకర్‌కే దక్కిందని ఎద్దేవా చేశారు. ఇప్పుడు మానేరు రివర్ ఫ్రంట్ పేరిట విదేశాలకు వెళ్లి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. హంగులు, ఆర్భాటాలు, లేజర్ షోలు, క్రాకర్ షోలు, లైటింగ్ ట్రూప్‌లు, విదేశీ పర్యటనల వల్ల పేద, మధ్య తరగతి ప్రజలకు ఒరిగేదేమిటో మంత్రి తెలుపాలని నరేందర్ రెడ్డి సవాల్ విసిరారు.

ఇండ్లు లేని నిరుపేదలు కొన్ని వేల మంది డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం ఎదురు చూస్తుంటే పట్టింపు లేని మంత్రి అద్భుతాలు సృష్టిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. గత పాలకులకు మానేర్ రివర్ ఫ్రంట్ కట్టాలని ఆలోచన కూడా రాలేదనడం మంత్రి వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. అసలు మానేర్ డ్యాం కట్టిందెవరో తెలుసుకోవాలని మంత్రికి సూచించారు. పర్యాటక కేంద్రంగా మార్చుతున్నామని పదే పదే చెప్పే మంత్రి ప్రజల జీవన ప్రమాణాలు పెంచే ఆలోచన చేయడం లేదని విమర్శించారు. ఇంతవరకు రైతులకు పంట నష్టపరిహారం చెల్లించలేదని, నగ




రంలోని లోతట్టు ప్రాంతాలు, శివారు కాలనీలు, అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని వాటన్నిటినీ వదిలేసి అద్భుతం, బ్రహ్మాండం అని ఊదర కొడుతున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ స్ట్రీట్ వెండర్స్ కు కేటాయించాల్సిన షాపులను కూడా లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారని స్యాండ్, మైన్, వైన్, సాయిల్ దేనిని వదిలిపెట్టడం లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, దన్న సింగ్, బాలబద్రి శంకర్, ఎండి.చాంద్, పొరండ్ల రమేష్, ముక్క భాస్కర్, తమ్మడి ఎజ్రా, షేక్ షెహెన్షా, షబానా మహమ్మద్, ఊరడి లత, మామిడి సత్యనారాయణ రెడ్డి, జిలకర రమేష్, కీర్తి కుమార్, ఎండి.భారీ, సోహేల్, నదీమ్, హనీఫ్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

### పరీక్ష కేంద్రాల్లో మహిళల కోసం

## ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్



కరీంనగర్ బ్యూరో, జూన్ 30 (మనం న్యూస్)ః శనివారం నిర్వహించనున్న గ్రూప్-4 పరీక్ష కేంద్రాల్లో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వాణి నికేతన్ పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రూప్ 4 పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలోకి వచ్చే అభ్యర్థులు సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వాచ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకుండా జాగ్రత్త పడాలని, అభ్యర్థులు లోపలికి ప్రవేశించే ముందు ప్రతిఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రంలోకి రావడంతో పాటు తిరిగి బయటకు వెళ్లడానికి ఒకే ప్రవేశ మార్గం ఉండాలన్నారు. పరీక్షా గదుల్లో లైట్లు, ఫ్యాన్లు, డబల్ డెస్క్ టేబుల్ వంటివి ఖచ్చితంగా ఉండేలా జాగ్రత్తపడాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సిసి కెమెరాను ఏర్పాటు చేయాలని, ఫొటో లేకుండా హాల్ టికెట్ వచ్చినట్లయితే 3 పాస్‌పోర్ట్ సైజ్ పోటోలతో అటెస్టేషన్ చేయించుకొని వచ్చిన వారిని కూడా పరీక్షకు అనుమతించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుధాకర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నవీన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌కి ఘన సన్మానం



సుల్తానాబాద్,జూన్ 30 మనం న్యూస్ ః సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ శ్రీధర్‌కి శుక్రవారం ఘన స్వాగతం పలికి ఘనంగా శాలువాతో సన్మానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తొగర్రాయి గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు ,నాలుగవ వార్డు సభ్యులు గడ్డం అనిల్‌గౌడ్ ,రమేష్, శ్రీనివాస్ ,సాయి నవదీప్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

# పేదల అభ్యున్నతే నరేంద్ర మోడీ లక్ష్యం

### బిజెపి మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి

ఇల్లందకుంట, జూన్ 30 (మనం న్యూస్)ః దేశంలోని పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ ముందుకు సాగుతున్నారని, ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని బిజెపి మండల శాఖ అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి స్పష్టం చేశారు. ఇల్లందకుంట మండల కేంద్రం లోని రాచపల్లి గ్రామంలో బూత్‌లలో నిర్వహించిన మేర బూత్ సబ్ సే మజ్బూత్ మోడీ 9 సంవత్సరాల సేవా సుపరిపాలన సంక్షేమం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తమిళనాడుకు చెందిన స్వల్పకాలిక విస్తారక్ వెట్రీవెల్ మురుగన్ హజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో ఒక్క అవినీతి మరక లేకుండా దేశ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న గొప్ప నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే గొప్ప అభివృద్ధి చెందిన దేశంగా గుర్తించబడిందని, ప్రపంచ దేశాలు నరేంద్ర మోడీ పరిపాలన కొనియాడుతున్నాయన్నారు. కాని ఇక్కడి ప్రతిపక్షాలు నరేంద్ర మోడీ ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నాయని మండిపడ్డారు. ప్రతి కార్యకర్త వారి బూత్ లో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను తెలిపే కరపత్రం ప్రతి ఇంటికి చేరవేస్తూ, రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలను కోరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి శక్తికేంద్ర ఇంఛార్జి అబ్బిడి తిరుపతి రెడ్డి, బూత్ అధ్యక్షులు మద్దూరి మల్లేశం, నాయకులు బెల్లం హరీష్, ఎండ్లి రమేష్, నరేందర్ రెడ్డి, లింగయ్య,రాజమల్లు, ఎండి.రాజా



అంకుషావలి, చంద్రయ్య,రమేష్, శ్రీకాంత్, అజయ్ శ్రీనివాస్, రాజుకుమర్, మారుతి, ప్రశాంత్ రెడ్డి, కుమార్, సదానందం, మొగిలి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి బంద్ ప్రశాంతం



ధర్మపురి,జూన్ 30 మనం న్యూస్ ః గురువారం రోజున జరిగిన గోవధ సంఘటనపై ధర్మపురి హిందూ ఐక్యత ఆవుల పరిర క్షణపై శుక్రవారం రోజు పట్టణ మండల కేంద్రానికి బందుకు పిలుపునిచ్చారు. అయితే ఉదయం నుండి బంధు ప్రభావం కనిపించింది. వాణిజ్య వ్యాపారం వర్తక వ్యాపారస్థులు ఉదయం నుంచి దుకాణానికియకుండా బందుకు సహకరించారు.మండల కేంద్రంలోని రోడ్డన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి.నూతన సీఐ రమణమూర్తి నూతన ఎస్సై దత్తాత్రే బదిలీపై వెళ్లిన సీఐ కోటేశ్వర్,ఎస్సై కిరణ్ కుమార్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పరీక్షల పేరిట సంప్రదాయాలను భంగపరిస్తే అడ్డుకుంటాం

### విశ్వహిందూ పరిషత్



కరీంనగర్, జూన్ 30 (మనం న్యూస్)ః టిఎస్పీఎస్సీ గ్రూప్-4 పరీక్షల నిర్వహణ సందర్భంగా హిందూ సాంప్రదాయానికి భంగం కలిగే చర్యలను అడ్డుకుంటామని విశ్వహిందూ పరిషత్ కరీంనగర్ జిల్లా నాయకులు హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ పరీక్షల సందర్భంగా జాగ్రత్తల పేరిట పలువురు అధికారులు, సిబ్బంది వ్యవహరిస్తున్న తీరును తప్పుబట్టారు. పరీక్షల్లో పాల్గొనే మహిళా అభ్యర్థుల మెడలో నుంచి మంగళ సూత్రాలు, గాజులు, పట్టీలు, మట్టెలు, కుంకుమ వంటి తొలగించాలని పేర్కొంటుండడాన్ని వ్యతిరేకించారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తే యావత్ హిందూ సంప్రదాయాలను కించపరిచినట్లేనని వ్యాఖ్యానించారు. పరీక్షల పేరిట సంప్రదాయాలకు భంగపరిస్తే ప్రతి పరీక్ష కేంద్రం వద్ద విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు అడ్డుకుంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఇనుగంటి మధుసూదన్ రావు , జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్, గోరక్ష విభాగ్ ప్రముఖ్ వుట్కూరి రాధాకృష్ణ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి తోట రాజేందర్, నగర అధ్యక్షులు ఎనగుర్తి రమేష్, నగర కార్యదర్శి మనోజ్ లాహోటి, భజరంగ్ దళ్ జోనల్ కన్వీనర్ తోట ప్రదీప్ కుమార్, జిల్లా సహ సంయోజక్ కన్నంశంకర్, నగర కన్వీనర్ గుజ్జెంటి రాజేందర్, మాతృశక్తి జిల్లా సంయోజిక శ్రీరామోజు సంగీత, విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు వెంకటాపురం స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు స్వల్పకాలిక విస్తారక్‌లతో బిజెపి నేతల సమావేశం

కరీంనగర్, జూన్ 30 (మనం న్యూస్)ః భోపాల్ లో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో నిర్వహించిన మేరా బూత్ సబ్ సే మజ్‌బూత్ కార్యక్రమంలో పాల్గొని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పర్యటనకు వచ్చిన తమిళనాడు స్వల్పకాలిక విస్తారక్‌లు బిజెపి ముఖ్య నేతలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళనాడు విస్తారక్ అసెంబ్లీ పరిధిలోని పోలింగ్ బూత్ ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించి, వివరాలు తెలుసుకున్నారు. అసెంబ్లీ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్ ల పరిధిలో పర్యటించడం జరుగుతుందని , బూత్ కమిటీ నీ అందుబాటులో ఉండే విధంగా చూడాలని తమిళనాడు స్వల్పకాలిక విస్తారక్ ముఖ్య నేతలకు సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బిజెపి పోలింగ్ బూత్ ను మరింత పటిష్ట పరిచయడానికి జాతీయ నాయకత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా లోగడ అనేక కార్యక్రమాలను నిర్వహించిదన్నారు. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల స్వల్ప విస్తారకులు అన్ని పోలింగ్ బూత్ పరిధిలలో పర్యటిస్తున్నారని తెలిపారు.బిజెపి పోలింగ్ బూత్ కమిటీ బాధ్యులు సామాజిక సేవ కార్యక్రమాల్లో



ముందుండాలని ప్రధాని మోడీ సూచించిన విధంగా బూత్ కమిటీ బాధ్యులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పోలింగ్ బూత్ బలోపేతం లక్ష్యంగా పనిచేయాలని , తిరుగులేని శక్తిగా పోలింగ్ బూత్ కమిటీలను తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజవకర్గ బిజెపి నేతలు ఆవుదుర్తి శ్రీనివాస్, సుధాకర్ పటేల్, శివరాజ్, పురంహరి, కడర్ల రతన్, వేముల అనిల్, సంతోషకుమార్, రమణ, కుకట్ల రమేష్, తణుకు సాయి కృష్ణ, ఆడిచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నాయకులు ముందస్థు అరెస్ట్



ఓదెలు,జూన్ 30 మనం న్యూస్ ః సీఎం కేసీఆర్ అసిఫాబాద్ పర్యటనలో భాగంగా,ప్రత్యక్ష నాయకులను ముందస్థుగా ఆరెస్ట్ చేసిన పోలీసులు,అరెస్ట్ ఆయన వారిలో, అంబాల కొమురయ్య, రవీందర్‌రెడ్డి ,కట్కూరిసమ్మిరెడ్డి,శనిగారపు రమేష్,పుల్లూరి పృథ్వీరాజ్,గొడుగు భిక్షపతి,మేడుదుల రాజు, ఓదెలు ,మద్దూరి రాజు ,యువకులను, నా యకులను ముందస్థుగా ఆరెస్ట్ చేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ ఆరెస్టులతో,ప్రతిపక్ష నాయకులను భయపెట్టలేరని రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెపుతాం అన్నారు.

# సంయుక్త మోర్చాల సమ్మేళనం



పెద్దపల్లి,జూన్ 30 మనం ప్రతినిధి : మహాసంపర్క్ అభియాన్‌లో భాగంగా స్థానిక అమర్ చంద్ కళ్యాణమండపంలో పెద్దపల్లి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ అధ్యక్షతన శుక్రవారం సంయుక్త మోర్చల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కి ముఖ్య అతిథిగా మహాజనసంపర్క్ అభియాన్ రాష్ట్ర కన్వీనర్,బిజేపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతగూ 9 సంవత్సరాల పాలనలో ఒక్క అవినీతి మచ్చలేకుండా నరేంద్రమోదీ ప్రధానిగా దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న సుపరిపాలనలో అయుష్మాన్ భారత్,జాతీయ రహదారులు,మన రాష్ట్రానికి టేక్స్టైల్ ,ఆర్ఎఫ్‌సిఎల్,ఆవాస్ యోజన,కిసాన్ సమ్మాన్ నిధి,ఇలా దాదాపు 276 పథకాలతో దేశావ్యాప్తంగా ప్రతి ఇంట్లో లబ్ధి చేకూరేవిధంగా కొనసాగుతుంది. ప్రపంచ దేశాలన్నీ వైపు చూసే విధంగా,ప్రపంచ దేశాలన్నింటిలో భారత్‌ను విస్వగురువుగా నిలబెట్టగలిగాడు. కానీ మనతెలంగాణలో బిఆర్ఎస్ సర్కార్ కేసీఆర్ పాలనలో అడుగడునా అవినీతి రాజ్యమేలుతుంది. పెద్దపల్లి అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కూడా అడుగడుగునా అవినీతిగా దేవుని మాన్యం,భూకబ్జాలు,మట్టి,ఇసుక దందాలతో,అక్రమ సంపాదనతో పెద్దపల్లి నియోజకవర్గాన్ని నిట్టనిలువునా దోచుకుంటున్న అధికార పార్టీకి రాబోవు రోజుల్లో తగిన బుద్ధి చెప్పే విధంగా యంగ్ డైనమిక్ యువనాయకులు కలిసికట్టుగా పనిచేయాలని దిశానిర్దేశం చేయ్యడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వాతాలు,తంగేడ రాజేశ్వర్‌రావు,పెద్దపల్లి మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్,పెద్దపల్లి టౌన్ అధ్యక్షులు ,రాజం మహంత కృష్ణ,మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్,సిలివేరు సంపత్,కోదాటి వెంకట రమణారావు,సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు,పోల్సాని సంపత్‌రావు,ఓల్లే తిరుపతి,భీమారపు సంపత్,బెజ్జెంకి దిలీప్,ఎర్రోళ్ల శ్రీకాంత్,శివంగారి సతీష్,ఎన్‌డి తివారి, సోదబాబు, ఆరేపల్లి రాహుల్,కొప్పుల మహేష్,ముంజ రాజేంద్రప్రసాద్ ,బుసనవేన వేణు,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశ ఎంపిక కొరకు సమావేశం ఎంఈవో



కాల్వశ్రీరాంపూర్,జూన్ 30 మనం న్యూస్ : కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో విద్య వనరుల కార్యాలయంలో సంవత్సరం హకీంపేటలోని క్రీడా పాఠశాలల్లో నాలుగు ఐదు తరగతుల విద్యార్థిని విద్యార్థులకు ప్రవేశం కొరకు శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 04.07.2023 మంగళవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఎంపిక చేయబడును. ఎంపికలో 10 విధాలుగా ఉంటుందని పరుగు పందెం,స్టాండింగ్ జంప్, ఎత్తు బరువు వర్టికల్ జంప్ వివిధ రకాల పోటీలలో మెరిట్ సాధించిన విద్యార్థులు అర్హత సాధిస్తారని వారు తెలిపారు. స్టడీ అండ్ కండక్ట్ సర్టిఫికెట్,10 ఫోటోలు,మూడు నాలుగు తరగతుల ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ ప్రతం వెంట తీసుకురావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాజయ్య, పిఈటిలు జావేద్,సదానందం పాల్గొన్నారు.

## ప్రమాదశాత్తు ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి



ధర్మపురి,జూన్ 30 మనం న్యూస్ : ధర్మపురి మండలం దొంతపూర్ గ్రామానికి చెందిన జక్కి శ్రీను తండ్రి బక్కయ్య ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ధర్మపురి ఎస్సై దత్రాత్తి తెలిపిన వివరల ప్రకారం మగ్గిడి గ్రామ శివారులో మట్టిలోడు తరలిస్తున్న క్రమంలో ప్రమాదశాత్తు ట్రాక్టర్ కింద పడడంతో తీవ్ర గాయాలతో హుటాహుటిన జగిత్యాల ఏరియా హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.కాగా మృతునికి భార్య ఇద్దరు పిల్లలు,భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసుకొని కేసు నమోదు చేయడమైనది.

## పొలం కాడికి వెళ్ళొస్తానని తిరిగి రాని లోకాలకు

## ఒడేడులో విద్యుత్ షాక్‌తో రైతు మృతి



ముత్తారం,జూన్ 30 మనం న్యూస్ : పొలం కాడికి పోయి వస్తానని చెప్పి తిరిగిరాని లోకానికి వెళ్లిన విషాద ఘటన శుక్రవారం ముత్తారం మండలం లోని ఓడేడు గ్రామములో చోటు చేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన రైతు అల్లాడి నర్సింగరావు (60) తనకున్న వ్యవసాయ భూమి దగ్గరికి వెళ్లి బోర్ మోటర్ వేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. విద్యుత్ షాక్ తగిలి చనిపోయిన విషయం స్థానిక రైతులు గుర్తించి కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతునికి ముగ్గురు కుమారులు భార్య ఉన్నారు. అప్పటి వరకు కుటుంబ సభ్యులతో ఉన్న నర్సింగరావు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. దీంతో గ్రామంలో



విషాదఛాయలు నెలకొన్నాయి. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ రవీందర్ కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇరువురి నిరుపేద బాధితులకు

## రూ.1.21 లక్షలు సాయం

### ధర్మపురి సీఐ రమణమూర్తి

### చేతుల మీదుగా అందజేత



ధర్మపురి,జూన్ 30 మనం న్యూస్ : ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడమే కాకుండా అనారోగ్యానికి గురైన వేరు వేరు కుటుంబాలకు చెందిన ఇరువురికి ఫేస్ బుక్ మిత్రులు రూ.1.21 లక్షలు అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి మండల కేంద్రంలోని ఎస్సీకాలనీకి చెందిన మసీదు లక్ష్మి,శంకర్ దంపతులకు ముగ్గురు కూతుళ్లు ఓ కుమారుడు,శంకర్ అనారోగ్య కారణంతో కొన్ని సంవత్సరాల పాటు ఇంట్లోనే ఉంటూ ఇటీవల కోలుకున్నారు.దాంతో లక్ష్మి కూలి పనిచేస్తూ, కుటుంబ పోషణతో పాటు పిల్లల్ని చదివిస్తూ వచ్చింది.ఏడాది క్రితం లక్ష్మికి క్యాన్సర్ వ్యాధి సోకడంతో ఆరోగ్యశ్రీ ద్వారా కొన్నిసార్లు కీమోథెరపీ చేయించుకుంది. ప్రస్తుతం వైద్య పరీక్షలకు,మందులకు తీవ్ర ఇబ్బందులు పడుతుంది. ఇదిలా ఉండగా బుగ్గారం మండలం యశ్వంత్‌రావుపేట గ్రామానికి చెందిన బోయిని చిన్నలక్ష్మి,గంగన్న వృద్ధ దంపతులు పేదరికంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆసరా పెన్షన్ తోనే జీవితం నెట్టుకస్తుండగా,ఏడాది క్రితం చిన్న లక్ష్మికి రెండు కిడ్నీలు చెడిపోయాయి. డయాలసిస్ కోసం ఓ వైపు అమ్మర్ఛడానికి దాతల సాయంతో సర్జరీ చేయించారు. వారానికి రెండుసార్లు జగిత్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకుంటుండగా ప్రయాణ ఖర్చులు, మందులు కొనుగోలు భారంగా మారాయి.వీరి పరిస్థితిని తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి వీరి వైద్యం కోసం సాయం అందించాలని జూన్ 04న ఫేస్ బుక్‌లో పోస్ట్ చేశాడు.ఎన్నారైలు,ఇతర దాతలు లక్ష్మి బ్యాంకు ఖాతాకు రూ.1.21 లక్షలు విరాళాలు పంపించారు. దాతలందించిన విరాళాలను రమేష్,స్థానిక సీఐ రమణ మూర్తి చేతుల మీదుగా క్యాన్సర్ బాధితురాలుకు రూ.75 వేలు,కిడ్నీ బాధితురాలుకు రూ.46 వేలు పంపిణీ చేయించారు.

## నరసింహుని హుండీ లెక్కింపు



ధర్మపురి, జూన్ 30 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రానికి తలామాలికమైన శ్రీ లక్ష్మి నరసింహస్వామి హుండీ శుక్రవారం రోజున లెక్కించారు. సుమారు 60 లక్షల 96,36 రూపాయలు వచ్చిందని ఆలయ ఈవో సంఘటన శ్రీనివాస్ పేర్కొన్నారు. దేవస్థానం రేనివేషన్ కమిటీ సభ్యులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్

## అకాల మరణాన్ని అధికారికంగా నిర్వహించచపోవడం బాదాకరం

### సీనీ హీరోలకు ఒక న్యాయం తెలంగాణ రాష్ట్ర కళాకారులకు ఒక న్యాయమా



రామగిరి,జూన్ 30 మనం న్యూస్ : తెలంగాణ కళాకారులను అవమానపరిచిన రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ఆరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.శుక్రవారం ముఖ్యమంత్రి ఆసిఫాబాద్ పర్యటన సందర్భంగా రామగిరి మండలంలో బిజెపి నాయకులను ముందస్తు ఆరెస్టు చేయడం జరిగింది. బిజెపి రామగిరి మండల ఇంచార్జ్ మోలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం.అని,అలాగే న్ని గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ మృతి పట్ల తెలంగాణ ప్రభుత్వం అధికార లాంఛనాలతోని చేయకుండా తెలంగాణ కళాకారులను అవమానపరిచినట్టే అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కళాకారులను అందరినీ బాధపెట్టినట్టే అని అన్నారు. ఉద్యమము ఒక పక్క నడిస్తే కళాకారుల పాటలతోని ఉవ్వెత్తిన ఎగిసిన కళాకారులను అవమానపరిచిన ట్టే అని సీనీ హీరోలకు అధికార లాంఛనాలతో చేసిన ప్రభుత్వం,సాయి చందు అకాల మరణాన్ని అధికారంగా చేయకపోవడం బాదాకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఐటీ,సోషల్‌మీడియా జాయింట్ కన్వీనర్ తొట్ల రాజు,మండల యువ నాయకులు కుంట చక్రి,స్రిమల్ల తిరుమలు,తీగల శ్రీధర్,మెరుగు శ్రీకాంత్,తదితరలు ఉన్నారు.

## గ్రూప్ 4 పరీక్షకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల, జూన్ 30( మనం న్యూస్): గ్రూప్ 4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరై పరీక్ష హాలులోనికి వెళ్లాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.45 గంటలు, మధ్యాహ్నం 2.15 గంటల తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరగదని, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించు గ్రూప్ 4 పరీక్షకు జిల్లాలో 27 వేల 801 అభ్యర్థులు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 94 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, ఎంప్లాయ్ గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక కార్డును అనుమతించడం జరుగుతుందని, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులను అనుమతించడం జరగదని, చెప్పులతో మాత్రమే పరీక్షకు హాజరుకావాలని తెలిపారు. బ్లూ / బ్లాక్ బాల్ పెన్నుతో కోడ్, హాల్ టికెట్ నెంబర్ రాయాల్సి ఉంటుందని, అభ్యర్థులకు ప్రతి అరగంటకు సమయాన్ని తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిబంధనలను అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని, హాల్ టికెట్ పై ఫోటో లేని అభ్యర్థులు ఒక ఫోటో హాల్ టికెట్ పై అతికించి గెజిటెడ్ అధికారితో సంతకం తీసుకోవాలని, రెండు ఫోటోలను ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు.

## తానా మహాసభలకు వకుళాభరణంకు ఆహ్వానం



హుజురాబాద్ రూరల్, జూన్ 3ం (మనం న్యూస్)ః అమెరికా లోని ఫిలడెల్ఫియాలో జులై 7, 8, 9 తేదీల్లో జరుగనున్న తానా మహా సభలకు రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావుకు ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా జరుగనున్న ప్రధాన కార్యక్రమాల్లో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొననున్నారు. కరోనా పరిణామాల అనంతరం ఈ సారి ప్రత్యక్షంగా జరుగబోయే ఈ మహా సభలను తానా ఘనంగా నిర్వహిం చనుంది. ఈ సభల్లో కృష్ణమోహన్ ను ప్రత్యేకంగా సన్మానించనున్నారు. ఈ అమెరికా పర్యటనలో భాగంగా హూస్టన్, డల్లాస్, న్యూయార్క్, న్యూజెర్సీ, చార్లెట్ ప్రాంతాల్లో జరుగనున్న ప్రత్యేక ఆత్మీయ సమ్మేళనా లు, అభినందన సభలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. జూలై 2 న, ఉదయం 4 గంటలకు బయలుదేరి వెళ్లనున్న వకుళాభర ణం జూలై 24 వ తేది వరకు అమెరికాలో పర్యటించనున్నారు. ఈ మేరకు మూడు వారాల పాటు అమెరికా లో పర్యటించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఉర్సు ఉత్సవాల్లో అపశృతి

### బిజిగిరి షరీఫ్ కోనేరులో మునిగి ఇద్దరు మృతి



జమ్మికుంట, జూన్ 30 (మనం న్యూస్): జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ ఉర్సు ఉత్సవాలలో అపశృతి చోటుచేసుకుంది. గుట్టపై ఉన్న కోనేరులో స్నానానికి వెళ్లిన ఇద్దరు యువకులు మృత్యువాతపడ్డారు. స్నానానికని వెళ్లిన 12 మంది యువకుల్లో పదిమంది యువకులు తిరిగి బయటికి రాగా ఇద్దరు యువకులు మృతి చెందారు. ఉర్సు ఉత్సవాలలో పాల్గొనేందుకు పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని నుండి 12 మంది స్నేహితులు శుక్రవారం ఉదయం బిజిగిరి షరీఫ్ దర్గాకు చేరుకున్నారు. వీరంతా గుట్టపై ఉన్న కోనేరులో స్నానం చేసేందుకు వెళ్ళగా వారిలో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న రెస్క్యూ టీం సంఘటన స్థలానికి చేరుకొని గల్లంతయిన యువకులను రక్షించే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. ఈ ఘటనలో గోదావరిఖని విఠల్ నగర్ కు చెందిన పోలంపల్లి సాయికుమార్ (24) జ్యోతి నగర్ కు చెందిన అయిందాల శ్రీనాథ్ (19)లు మృత్యువాత పడ్డారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని రక్షించండి

### ఆర్జీ-3 ఏపిఏ జిఎం ల పిలుపు



రామగిరి,జూన్ 30 మనం న్యూస్ ః జూన్ 30 ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిఎం ఆఫీసు పరిసరాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీఎం ఆర్జీ-3 ఎన్.సుధాకరరావు,జిఎం ఏపిఏ కె.వెంకటేశ్వర్లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో పర్యావరణ విధ్వంసం జరుగుతుందని,దీనికి ప్రపంచంలోని 800 కోట్ల మందిమి బాధ్యులమే అని,గ్రామాలలో సైతం అందమైన భవనాలు కడుతున్నారు కానీ ఇంటిపరిసరాలలో చెట్లను పెంచడం లేదు.అందువలననే ఆరుద్ర కార్తెలో కురవాలిసిన వర్షాలు కురవలేదు. తొలి ఏకాదశికి చేపట్టలసిన పొలం పనులు మొదలవలేదు.దీనికి పరిష్కారం ప్రతి ఒక్కరు మొక్కను నాటి సంరక్షించడం మాత్రమే ఎఎన్ఐ అన్నారు. వేరే పనుల ద్వారా పర్యావరణాన్ని రక్షించలేము కాబట్టే మనప్రభుత్వం,మన కంపెనీ భారీ ఎక్కువ మొక్కలను నాటి సంరక్షిస్తుంది. ఇది ఆదర్శంగా తీసుకుని మన ఇంటి కాబట్టే మనప్రభుత్వం,మన కంపెనీ భారీ ఎక్కువ మొక్కలను నాటి సంరక్షిస్తుంది. ఇది ఆదర్శంగా తీసుకొని మన ఇంటి పరిసరాలలో విరివిగా మొక్కలు నాటాలని అని అన్నారు. అధికారులు,కార్మిక నాయకులు, ఉద్యోగుల తో కలిసి మొక్కలునాటారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్య,ఏరియా ఇంజినీర్లు పి,ఎలీషా,సీతారామం,ఎస్వో టు జీఎం ఏపిఏ డి.బైద్యా,ఫైనాన్స్ ఏజిఎం పి.శ్రీనివాసులు,ఐఈడిడిజి ఎం కే.చంద్రశేఖర్,సీనియర్ ఎస్టేట్స్ అధికారి కే.ఐలయ్య, డివైపిఎంలు ఎం.రవీందర్రెడ్డి,కే.మారుతి,ఐటి డిప్యూటీ మేనేజర్ ఆర్,రాజేశ్వరి,విటిసి అధికారి అనంతుల శ్రీనివాస్లతో పాటు ఇతర అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## కల్వాలలో పౌరహక్కుల దినోత్సవం

శంకరపట్నం, జూన్ 30 (మనం న్యూస్)ః శంకరపట్నం మండలం లోని కల్వాల గ్రామంలో శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ దాసరపు భద్రయ్య అధ్యక్షతన ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ఎంపీపీ పులి కోట రమేష్ మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలలు, దేవాలయాల్లో రెండు గ్లాసుల పద్ధతిని మానుకోవాలని, కులమత బేధాలు లేకుండా పాఠశాలల్లో విద్యను అభ్యసించాలన్నారు. గ్రామంలో కులం పేరుతో ఎవరైనా రెచ్చగొట్టి సమస్యలు తీసుకొచ్చినట్లైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కులమత వేదాలు లేకుండా అందరూ కలిసి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ అరుణ, ఏపీఓ శారద, పంచాయతీ కార్యదర్శి, పోలీస్, విద్య, ఆరోగ్య, ఐకెపి, వివిధ శాఖలు, అధికారులు ఆశా వర్కర్లు , గ్రామ అంబేద్కర్ సంఘ సభ్యులు మహేందర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నుస్తులాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం



తిమ్మాపూర్,జూన్30(మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ రావుల రమేష్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తహసిల్దార్, వివిధ శాఖల అధికా రులతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు కుల, మతాలకు అతీతంగా ఉంటూ గ్రామ అభివృద్ధిలో కలిసి రావాలని కోరారు. భారత రాజ్యాంగం ద్వారా సంక్ర మించిన హక్కులను ప్రతి ఒక్కరు వినియోగిం చుకోవాలని సూచించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ అంటరానితనానికి ఆమడ దూరంలో ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీఓ కిరణ్, ఎఎస్సై వెంకటేశ్వర్లు, ఆర్ఐ అనీల్, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎస్డీ తాజుద్దీన్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి తదితరులు పాల్గొన్నారు.

### పారుపల్లి గ్రామపంచాయతీ లోని శాత్రాజుపల్లిని విలీనం చేయడంపై

# తహసీల్దార్ ఆఫీస్ ముందు కాంగ్రెస్ నాయకులు ధర్నా



ముత్తారం,జూన్ 30 మనం న్యూస్ ః ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ లోని శాత్రాజ్‌పల్లి గ్రామాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఏఐసీసీ సెక్రెటరీ,మాజీ మంత్రి,మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆఫీస్ ముందు శాత్రాజుపల్లి గ్రామ ప్రజలు,రైతులతో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం చొప్పరి సదానందం,దొడ్డ బాలాజీ, నాగినేని జగన్మోహన్ రావు,మద్దెల రాజయ్య,చొప్పరి సంపత్,ఏడవేన సంపత్ మాట్లాడుతూ శాత్రాజూపల్లి గ్రామాన్ని ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ లోనే కొనసాగించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో కల్పవద్దని వారు అన్నారు. అనంతరం తహసీల్దార్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బియ్యని శివకుమార్,మైనార్టీ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా,బొల్లేని బుచ్చంరావు,సుధాటి సంపత్‌రావు,మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ కోల విజయ్,పీక శంకర్,ఆకోజు అశోక్,లక్కం ప్రభాకర్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశానికే తలమాణికంగా తెలంగాణ రాష్ట్రం

మొదటి పేజీ తరువాయి..

భీమ్ రావు విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలో 25 కోట్ల 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించి ఎస్పీ సురేష్ కుమార్ ను చాంబర్లో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయాన్ని ప్రారంభించి, కలెక్టరేట్ భవనంలో నిర్వహించిన సర్వమత పూజలు, ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్‌ను చాంబర్‌లో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు, అనేక సంస్కరణలతో అన్ని రంగాలలో జరుగుతున్న అభివృద్ధితో దేశంలోని అన్ని రాష్ట్రాల దృష్టిని ఆకర్షించిన తెలంగాణ రాష్ట్రం దేశానికే తలమానికంగా మారిందన్నారు.

జిల్లాల విభజనతో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాను ఏర్పాటు చేసుకొని ఎంతో అభివృద్ధి సాధించామని, అనేక సంస్కరణలతో ప్రజా సంక్షేమంలో ముందుకు వెళుతున్నామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ సమీకృత కలెక్టరేట్ భవనం ద్వారా ఒకే చోట అందిస్తున్నామని,





52.2 కోట్ల రూపాయల వ్యయంతో జిల్లాలో నిర్మించుకున్న సమీకృత కలెక్టరేట్‌ను రాష్ట్రంలో 22వ సమీకృత కలెక్టరేట్ భవనంగా ప్రారంభించుకున్నామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని కెసిఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, డిజిపి అంజన్ కుమార్, రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, శాస్త్రసాంకేతిక, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి మహమూద్ అలీ, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఆర్అండ్‌బి కమిషనర్ గణపతి రెడ్డి, ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, ఉట్నూరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వరుణ్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయి, జిల్లా పరిషత్ చైర్మన్ కోవ లక్ష్మి, శాసనమండలి సభ్యులు దండే విఠల్, సిర్పూర్, ఆసిఫాబాద్, బోథ్, మంచిర్యాల, ఆదిలాబాద్ నియోజకవర్గాల శాసనసభ్యులు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కు, రాథోడ్ బాపురావు, నడిపెల్లి దివాకర్ రావు, జోగు రామన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరిన

# మాజీ వార్డు సభ్యులు విక్రమ్

### జోజిరెడ్డి సమక్షంలో 56 మంది అనుచరులతో చేరిక

కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 30 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా రేకుర్తి గ్రామ మాజీ వార్డు సభ్యులు అస్తపురం విక్రమ్ తన 56 మంది అనుచరులతో శుక్రవారం ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. స్థానిక ప్రెస్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎఐఎఫ్‌బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్‌లు వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంబటి జోజి రెడ్డి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధన కోసం పని చేయాలని సూచించారు. రాష్ట్ర అధ్యక్షులు బండ సురేందర్ రెడ్డి నాయకత్వంలో పార్టీలో చేరిన వారందరూ తమ పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ నిర్ణయాలకు కట్టుబడి సేవ చేయాలని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేయనున్న అంబటి జోజి రెడ్డి నాయకత్వానికి పార్టీ బలోపేతానికి కి కృషి చేయాలని కోరారు. జిల్లాలో ఇప్పటి నుండి చేరికలు జరుగుతూనే ఉంటా యన్నారు. అస్తపురం విక్రమ్ మాట్లాడుతూ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పార్టీ ఆశయాలకు అనుగుణంగా అంబటి జోజి రెడ్డి ఆదేశాలకు పాటిస్తూ, సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తానన్నారు. ఈ సందర్భంగా అస్తపురం విక్రమ్ ఆధ్వర్యంలో రాచకొండ చంద్రయ్య, గూడెపు నరసింహులు, శ్రీనివాస్, రాజు, రమేష్, శివ, రాజమౌళి, సారయ్య, చంటి, మహేష్, కొత్తూరు రమేష్, కొత్తూరు ప్రణయ్, కుమార్, తడగొండ చందు, మల్లేశం, సిరికొండ ఈశ్వరి, గుంటి లావణ్య, గుంటి శృతి, రాగల్ల భారతి, కోడూరి నిర్మల, ఇల్లెందుల భూమక్క, పెద్దోట ప్రమీల, హస్తపురం రేణుక, హస్తపురం మధునా, పిట్టల పద్మ, తదితరులు పార్టీలో చేరారు.



స్వచ్ఛత పక్షోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న

## ఆర్జీ-3 జీఎం,ఏపీఏ జీఎం



రామగిరి,జూన్ 30 మనం న్యూస్ : జూన్ 16 నుండి శుక్రవారం వరకు పక్షు రోజుల పాటు సింగరేణి వ్యాప్తంగా పరిసరాల పరిశుభ్రత, నీటిస ద్వినియోగం,మురుగునీటి పారుదల మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తూ పక్షోత్సవాలు నిర్వహించారు. చివరి రోజైన శుక్రవారం ముగింపు ఉత్సవాలను ఆర్జీ-3,ఏపిఏ సెక్యూరిటీ డిపార్డు మెంటు పరిసరాలను శుభ్రం చేసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 జిఎం ఎన్.సధాకరరావు,ఏపిఏ జిఎం కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం,ఇంటి పరిసరాలు,గని పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలి. ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూడక ఎవరికి వారే స్వచ్ఛత సింగరేణికై నడుం కట్టాలని ఆర్జీ-3,ఏపిఏ అధికారులు, కార్మికులను,కార్మిక కుటుంబసభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్య, ఏరియా ఇంజినీర్లు పి.ఎలీషా,సీతా రామం,ఎస్ వో టు జిఎం ఏపిఏ డి.బైద్యా, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు,ఐఈడిడి జిఎం కే.చంద్రశేఖర్,సీనియర్ ఎస్టేట్స్ అధికారి కే.ఐలయ్య,డీవైపీఎం లు ఎం.రవీందర్‌రెడ్డి, కే.మారుతి, ఐటీ డిప్యూటీ మేనేజర్ ఆర్.రాజేశ్వరి,విటిసి అధికారి అనంతుల శ్రీనివాస్‌లతో పాటు ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.